## క్లుప్తంగా

### గ్రామాభివృద్ధికి పాటుపడే వారిని గెలిపించాలి



**దాచవరం(వీరులపాడు):** గ్రామాభివృద్ధికి పాటుపడే వారికి ఓటు వేసి గెలిపించాలని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. మండలంలోని దాచవరం గ్రామంలో ఈ నెల 19న జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గద్దె వెంకటేశ్వర్లును గెలిపించాలని కోరుతూ మంగళవారం రాత్రి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి గద్దె వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీమా నగదు అందజేత

**గుమ్మడిదూర్రు(పెనుగంచిప్రోలు):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నక్కా కమల అన్నారు. గ్రామానికి చెందిన షేక్ బ్రహ్మం సాహెబ్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వైఎస్సార్ బీమా కింద తక్షణం మట్టి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.10 వేలు బ్రహ్మం సాహెబ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

### విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి

**జయంతి(వీరులపాడు):** మండలంలోని జయంతి గ్రామంలో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సంకట దేదీప్య రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అందించిన నగదు బహుమతులను మంగళవారం సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఉప సర్పంచ్ ఇప్పల సుబ్బమ్మ అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 4 వేలను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, హెచ్ఎం సూరిబాబు పాల్గొన్నారు.

**కెనరాబ్యాంకు వితరణ**

**అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు):** స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా విద్యా జ్యోతి స్కీమ్ కింద ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో ప్రతిభ ఉన్న వారికి రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ జి.అనిల్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ కరీముల్లాషా పాల్గొన్నారు.

### వీఆర్వో అక్కారావు మృతి తీరని లోటు



**పరిటాల(కంచికచర్ల):** విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందటం బాధాకరమని ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని పరిటాల గ్రామానికి చెందిన వీఆర్వో యద్దనపూడి అక్కారావు(39) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, యద్దనపూడి విజయారావు తదితరులు పాల్గొన్నారు.

**గుండెపోటుతో క్లాప్‌మిత్ర మృతి**

మండలంలోని పరిటాల గ్రామంలో క్లాప్ మిత్రగా పనిచేస్తున్న రావూరి కృష్ణ(30) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

### రోగులకు పాలు, పండ్లు పంపిణీ



**జగ్గయ్యపేటఅర్బన్:** పారిశ్రామికవేత్త, ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ఉప్పుతోళ్ల కొండలరావు జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమోద ఇండస్ట్రీస్ పీవో శేఖర్, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్, దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, తన్నీరు నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

### 18న మెగా జాబ్‌మేళా

**నందిగామటౌన్:** మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన జాబ్‌మేళా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. పూర్తి వివరాలకు 8919951682, 9014943757, 9502757755 సంప్రదించాలని తెలిపారు.



పెనుగంచిప్రోలు ఎంపీడీఓ కార్యాలయంలో మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్న అధికారులు, సిబ్బందితో ఎంపీపీ, జెడ్పీటీసీ



నందిగామలో రెవెన్యూ సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఆర్డీఓ రవీంద్రరావు



పేటలో ముస్లింలు ఏర్పాటుచేసిన 150 అడుగుల జెండా ర్యాలీలో పాల్గొన్న ఉదయభాను



నందిగామ ఆర్డీవో కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఆర్డీఓ రవీంద్రరావు

# విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించుకోవాలి

**ప్రభుత్వ విప్ ఉదయభాను**



పేట మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఉదయభాను

**జగ్గయ్యపేటఅర్బన్:** భారత స్వాతంత్ర్య ఉద్యమం కోసం ఎందరో యువత ప్రాణత్యాగాలు చేసి స్వాతంత్ర్య సాధనలో పాలుపంచుకున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూల్‌లో, మున్సిపల్ కార్యాలయం, రైతు బజారు, ప్రభుత్వాస్పత్రి, మార్కెట్ యార్డు తదితర ప్రభుత్వ కార్యాలయాలలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఉదయభాను అతిథిగా పాల్గొని జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు, మహానుభావుల పోరాట ఫలితంగా భారత స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఆ మహనీయుల ఆశయాల సాధనకు మనమంతా కృషిచేయాలని కోరారు.

**వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో...**

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే ఉదయభాను నివాసం నుంచి బయలుదేరిన బైకు ర్యాలీలో పార్టీ శ్రేణులు వందలాదిగా పాల్గొని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ముందుగా విలియంపేట, రంగస్వామి బజారు, క్రిస్టియన్‌పేట, మంగలి బజారు, సత్యనారాయణపురం, చెరువు బజారు, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన జెండా వందన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఉదయభాను పాల్గొని జెండాలను ఎగురవేశారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జెండాను కూడా ఎగురవేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న 150 అడుగుల జెండా ర్యాలీ**

స్థానిక జామియా మసీదు వద్ద ముస్లింల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని జెండాను ఎగురవేశారు. అనంతరం ముస్లింలు ఏర్పాటుచేసిన 150 అడుగుల పొడవున్న జాతీయ జెండా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

**శాంతినగర్‌లో 150 అడుగుల జెండా స్థూపానికి శంకుస్థాపన**

జగ్గయ్యపేట 31 వ వార్డు, శాంతినగర్‌లో నేషనల్ హైవే సమీపంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్న జాతీయ జెండా స్థూప నిర్మాణానికి ఎమ్మెల్యే ఉదయభాను శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, దేవస్థాన, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిల్లకల్లులో...**

**చిల్లకల్లు(జగ్గయ్యపేట):** స్వాతంత్ర్య దిన వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. చిన్నారులు మువ్వన్నెల జెండాలతో ర్యాలీ చేశారు. చిల్లకల్లులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఈవోపీఆర్డీ సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది సచివాలయ ఉద్యోగులకు ప్రతిభా అవార్డులు అందజేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ శ్రీనివాస్ తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఏసీ వరప్రసాద్, చైర్మన్ సుబ్రహ్మణ్యం, రామ్‌కో సిమెంట్స్ కర్మాగారంలో ప్రెసిడెంట్, కేవీకే వద్ద కోఆర్డినేటర్ రాజు జాతీయ జెండా ఎగురవేశారు. బలుసుపాడు, అనుమంచిపల్లి, గండ్రాయి, పోచంపల్లి, బండిపాలెం, అన్నవరం గ్రామాలలోని సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని కృష్ణా ఫార్మా సొసైటీలో అధ్యక్షుడు చలమల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

**జగ్గయ్యపేటలో...**

**జగ్గయ్యపేటఅర్బన్:** స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో కేడీసీసీబీ మాజీ చైర్మన్, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో ఎస్ఐ రామారావు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన వేడుకల్లో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, సీఐ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో సీఐ జానకీరామ్ జెండాను ఎగురవేశారు.

**సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం**

**పెనుగంచిప్రోలు:** దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో, కూడళ్లలో స్వాతంత్ర్య దిన వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మండల పరిషత్ కార్యాలయం, ఆసుపత్రిలో ఎంపీపీ, ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్లు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్‌కె దుర్గాప్రసాద్, మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు కాకాని పద్మ, తుఫాన్ కాలనీలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రామసుబ్బారెడ్డి, జాతీయ జెండాలు ఎగుర వేశారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల్లో ఉన్నతంగా పనిచేసిన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, సొసైటీల్లో అధ్యక్షులు జాతీయ జెండాలు ఎగుర వేశారు. కార్యక్రమంలో శ్రీతిరుపతమ్మ ఆలయ ఈఓ కె. రమేష్‌నాయుడు, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, వూట్ల నాగేశ్వరరావు, మండల పరిషత్ వైస్ ఎంపీపీలు గుంటుపల్లి వాసు, కనగాల శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వత్సవాయిలో...**

**వత్సవాయి:** స్వాతంత్ర దిన వేడుకలు మంగళవారం మండలంలో పండుగలా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలుసు రమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వైకుంఠరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి.అభిమన్యు, ఎమ్మార్సీలో ఎంఈవో ఎల్.నాగరాజు, జెడ్పీ పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి జాతీయజెండాలను ఎగురవేశారు. గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, సొసైటీ కార్యాలయాల వద్ద అధ్యక్షులు, పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్లు జెండావందనం చేశారు. వత్సవాయిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని భారతమాతగా అలంకరించారు. పోలంపల్లి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జూనెబోయిన అర్జునరావు వితరణతో విద్యార్థులందరికీ పలకలు, ప్యాడ్లు అందించారు. కన్నెవీడు పాఠశాలల్లోని విద్యార్థులకు బస్‌పాస్‌లను అందించారు. మక్కపేట ఎంపీపీ పాఠశాలకు గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి నగదు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బొగ్గవరపు రాజారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు, సర్పంచులు భూక్యా సీతమ్మ, కొట్టె నగేష్, చావా దుర్గారాణి, గుడేటి శారమ్మ, అన్నెపాక ప్రణీత, భీమాల సుజాత, సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి, రంగిశెట్టి ముత్తయ్య, సామినేని లక్ష్మీనారాయణ, కొండబోలు బ్రహ్మం, పెనుగొండ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నందిగామలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**

**నందిగామ:** డివిజన్ వ్యాప్తంగా స్వాతంత్ర్య దిన సంబరాలు అంబరాన్ని తాకాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాలు, బ్యాంకులు, గ్రామ సచివాలయాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పలు చోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి సందేశాన్ని అందించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**కోర్టు సముదాయాల్లో...**

పట్టణంలోని జిల్లా 16వ అదనపు కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, పలు కోర్టుల న్యాయమూర్తులు తిరుమల రావు, షేక్ రియాజ్ పట్టణంలోని కోర్టు సముదాయాలలో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు సీనియర్ న్యాయవాదులను సత్కరించారు.

**ఆర్డీవో కార్యాలయంలో...**

స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రవీంద్రరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలువురు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ జనార్ధన్ నాయుడు, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ హనీష్ జాతీయజెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిగెల సుందరమ్మ, నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డుల పరిధిలో గల 10 సచివాలయాల్లో కౌన్సిలర్లు, కేడీసీసీ బ్యాంక్‌లో డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. వీటితోపాటు అన్ని గ్రామాల్లోని సచివాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**దేశం కోసం శాంతి ర్యాలీ**

**నందిగామ:** దేశంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ నందిగామ నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీసెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు డేవిడ్, అజయ్‌బాబు, దేవ సహాయం, చంద్రకుమార్, మోషే , కమలాకర్, రాజు పెద్ద సంఖ్యలో సువార్తికులు పాల్గొన్నారు.

**గ్రామ స్వరాజ్యం దిశగా వైఎస్సార్ సీపీ పాలన**

**కంచికచర్ల:** గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ అన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా గాంధీజీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ మలక్ బషీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పెండ్యాల జెడ్పీ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. కంచికచర్ల, గండేపల్లి, వేములపల్లి, పరిటాల, చెవిటికల్లు, బత్తినపాడు, కీసర, వేములపల్లి, ఎస్.అమరవరం, కునికెనపాడు, కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు వేల్పుల సునీత, బొక్కా రవికుమార్, ఉయ్యూరు అనుమాయమ్మ, యద్దనపూడి ఆనందజ్యోత్స్న, బుడ్డి విజయలక్ష్మి, జంగా సంతోషరావు, పి.నర్సమ్మ, కోదాటి సీతారాం, బి.సత్యనారాయణ, పి.సునీత జాతీయజెండాలను ఎగురవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయ అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, చైర్‌పర్సన్లు జెండాలను ఎగురవేశారు. అమితసాయి, మిక్, ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు జరిపారు.

**వీరులపాడులో...**

**వీరులపాడు:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరులపాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కోటేరు లక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేసి మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతీ దేవి, ఈవోపీఆర్డీ ఏసుబాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆశయ్య నాయక్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మహాలక్ష్మణుడు జాతీయ పతాకాన్ని ఎగరవేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఏపీవో జనార్ధన్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. జుజ్జూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ వసుపులేటి సాయిబాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు.



వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రమాదేవి



పేట వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఉదయభాను



కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఎంపీపీ మలకబషీర్



నందిగామలో నిర్వహించిన శాంతి ర్యాలీ, ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు



శ్రీతిరుపతమ్మఆలయం వద్ద జెండా ఎగురవేస్తున్న చైర్మన్ చెన్నకేశవరావు, ఈఓ రమేష్‌నాయుడు



పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ పద్మకుమారి



కంచికచర్ల సెబ్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న సీఐ కాత్యాయిని



వీరులపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కోటేరు లక్ష్మి తదితరులు



వీరులపాడు పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న పోలీసులు



పేట విజ్ఞాన్ స్కూల్‌లో జెండాను ఎగురవేస్తున్న కేడీసీసీబీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

## మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

### జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్సీ అరుణకుమార్



వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

**నందిగామటౌన్:** దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, మన్నం దాసు, గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, చిరుమామిళ్ల చైతన్యకుమార్, మారం అమరయ్య, బాపట్ల సాంబయ్య, షేక్ జాఫర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్సీ అరుణకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైస్ చైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మి, కౌన్సిలర్లు షేక్ ఖాలిక్, మారం అమరయ్య, బండారు గంగమ్మ, విశ్వనాథపల్లి వాణి, షేక్ జాఫర్, యాకుబ్ అలీ, మన్నం దాసు పాల్గొన్నారు.

**రైతు బజార్‌లో..**

పట్టణంలోని వైఎస్సార్ ఫ్రూట్ అండ్ రైతు బజార్‌లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మహాత్మా గాంధీ, అంబేడ్కర్ తదితర మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, అనుమోలు సారథి తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వాస్పత్రిలో..**

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ ఎగరవేశారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులను పరామర్శించారు. కేవీఆర్ బస్టాండ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో, ప్రెస్ క్లబ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు.

## న్యాయమూర్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక తిరంగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది

**నందిగామ:** పలువురు న్యాయమూర్తుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలలో భాగంగా మంగళవారం నందిగామ పట్టణంలో జాతీయ జెండాతో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జిల్లా 16వ అదనపు కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు, పలు కోర్టుల న్యాయమూర్తులు లక్ష్మీ రాజ్యం, తిరుమలరావు, షేక్ రియాజ్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు నుంచి ప్రారంభమైన ర్యాలీ భారత్ టాకీస్ సెంటర్, గాంధీ సెంటర్ మీదుగా కోర్టు భవనాల సముదాయం వరకు కొనసాగింది. ర్యాలీలో న్యాయవాదులు ఈశ్వరప్రగడ రంగారావు, బండి మల్లికార్జునరావు, మట్టా ప్రసాద్, పి.ప్రకాష్ , షేక్ ఆజాద్, దర్శి అర్జున్, నంద్రు శ్రీరామ్మూర్తి, భాస్కరరావు, పలు కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.